తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 58 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ ఆదివారం 29-9-2024 వెల: 5/రూ -




## మూసీ, హైడ్రాపై ఆచితూచి!

**ఈ రెండు అంశాల్లో జాగ్రత్తగా ముందుకెళ్లాలంటున్న టీపీసీసీ**

**హైదరాబాద్ సిటీ ఎమ్మెల్యేలతో సమావేశమైన పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**కూల్చివేతలపై అవగాహన, పరిహారంగురించి ప్రజలకు వివరించడంపై చర్చ**

**అన్ని విషయాలతో కాంగ్రెస్ పార్టీ పక్షాన సీఎం రేవంత్‌కు సమగ్ర నివేదిక**

హైదరాబాద్: హైడ్రా, మూసీ సుందరీకరణ ప్రాజెక్టులపై ఆచితూచి ముందుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ రెండు ప్రాజెక్టులను చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని.. కచ్చితంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిందేనని టీపీసీసీ నేతలు అంటున్నారు. కానీ వీటి అమల్లో ముందుకెళ్లే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే

2లో

# మూసీలో పేదల కన్నీళ్లు పారిస్తారా?

**సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం**

**హైడ్రా పేరిట ప్రభుత్వ హైడ్రామా హైడ్రోజన్ బాంబులా తయారైందని మండిపాటు**

**రాష్ట్రంలో నడుస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఆపాలని డిమాండ్**

**తెలంగాణ భవన్‌లో మూసీ బఫర్‌జోన్ ఇళ్ల బాధితులతో బీఆర్ఎస్ నేతల భేటీ**

**బాధితుల గోడు విని హరీశ్, సబిత కంటతడి.. ఉచిత న్యాయ సాయానికి హామీ**



హైదరాబాద్ : 'మూసీ నదిలో గోదావరి నీళ్లు పారిస్తాం అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి అందులో పేద, మధ్యతరగతి ప్రజల కన్నీళ్లు, రక్తం పారించే ప్రయత్నం చేస్తున్నాడు. హైడ్రా పేరిట మొదలైన సర్కారు హైడ్రామా.. హైడ్రోజన్ బాంబులా మారి ఎవరికీ కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తెలంగాణలో బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది. దేశమంతా తిరుగుతూ బుల్డోజర్ ఉపన్యాసాలు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు రాష్ట్రంలో బుల్డోజర్ రాజ్‌ను ఆపాలి'అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మూసీ బఫర్ జోన్ పేరిట తమ ఇళ్ల కూల్చివేతకు జరుగుతున్న ప్రయత్నాలను

2లో



## నిర్మల, నడ్డాపై ఎఫ్ఐఆర్

**కంపెనీలను బెదిరించి ఎన్నికల బాండ్లు కొనిపించారని ఫిర్యాదు**

**బీజేపీ నేతలకూ ప్రమేయం..8 వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపణ**

**మార్చిలోనే ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..కోర్టు ఆదేశాలతో స్పందన**

2లో



## అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

**వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది**

**జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ**

2లో

# చంద్రబాబు ఆదేశాలతో సత్వర న్యాయం

## వినతులు 4396 పరిష్కారం 3327

## మూడున్నర నెలల్లో 75 శాతం పరిష్కారం



అమరావతి: టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక మూడున్నర నెలల్లో సీం చంద్రబాబుకు వ్యక్తిగతంగా ప్రజల నుంచి 4,396 వినతులు అందాయి. ఇందులో 75శాతం పరిష్కారమైనట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. చంద్రబాబుకు అందిన వినతులపై అధికార వర్గాలు ఒక నివేదికను తయారు చేశాయి. ఈ నివేదిక ప్రకారం 3,327 వినతులు పరిష్కారమయ్యాయి. వినతులు పరిష్కారం అయినట్లుగా వివిధ శాఖల నుంచి వచ్చిన సమాచారంపై సీఎంవో పరిశీలన నిర్వహించింది. ఆయా దరఖాస్తుదారులకు ఫోన్ చేసి కనుక్కొన్నారు. మొత్తం 2.5వేల వినతులపై ఈ ఆడిట్ జరిగింది. ఇందులో 1,400 మంది సంతృప్తి వ్యక్తం చేశారు.

2లో

## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

**భారతీయ కళా మహోత్సవ్ ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి ముర్ము**

**పాల్గొన్న ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు, కళాకారులు**

**అక్టోబర్ 6 వరకు కొనసాగనున్న భారతీయ కళా మహోత్సవ్**

హైదరాబాద్: దేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం, ప్రోత్సహించడం

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులో యజమానిగా మహిళే

**ఈ అంశంపై అధికారులతో ప్రత్యేక భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**ఒకే కార్డులో రేషన్, ఆరోగ్యశ్రీ, ఇతర పథకాల వివరాలు**

**ప్రస్తుతం అందుబాటులోని సమాచారం ఆధారంగా కుటుంబాల నిర్ధారణ**

**వచ్చే నెల 3 నుంచి పైలట్ ప్రాజెక్టుగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని నిర్దేశం**



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో మహిళలనే ఇంటి యజమానిగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలను కార్డుల వెనుకభాగంలో ముద్రించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు (ఎఫ్‌డీసీ)లపై శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశంపై ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్తాన్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్రలో పర్యటించిన అధికారుల బృందం... తమ అధ్యయనానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. కార్డుల రూపకల్పనలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను సీఎంకు వివరించింది. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు సీఎం పలు ఆదేశాలు, సూచనలు చేశారు.

# అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

జమ్మూ.: అర్బన్ నక్సల్స్ గుప్పిట్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, వారిని బుజ్జగించడానికి ఆ పార్టీ ఏమైనా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. కశ్మీర్‌లో జవాన్ల త్యాగాల గురించి కాంగ్రెసకు తెలియదని దుయ్యబట్టారు. "ఇది కొత్త భారతం. ఇంట్లోకి చొరబడి మరీ హతమారుస్తుంది" అంటూ 2016లో సరిగ్గా ఇదే రోజు (సెప్టెంబరు 28) పాకిస్థాన్‌పై జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్‌ను ఆయన గుర్తుచేశారు. జమ్మూకశ్మీరుకు రాష్ట్ర హోదా తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం అనేది కొద్ది కాలానికి మాత్రమే తీసుకున్న నిర్ణయమని మోదీ వివరించారు. జమ్మూకశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో శనివారం ప్రధాని మోదీ పర్యటించారు. జమ్మూ నడిబొడ్డున ఉన్న ఎమ్ఏఎమ్ స్టేడియంలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్- ఎన్‌సీ కూటమి, పీడీపీ పార్టీలపై విరుచుకుపడ్డారు.కశ్మీర్ ప్రజలకు ఆ మూడు పార్టీలు అన్యాయం చేశాయన్నారు. అవి తమ కుటుంబాలకు మేలు చేసుకున్నాయేగానీ, అంతులేని బాధల్లో ఉన్న కశ్మీరీలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. లోపాయికారీ కాంగ్రెస్ రాజకీయాలు, నిర్లక్ష్యమే కశ్మీరీలకు శాపాలుగా మారాయన్నారు. "పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్ విశ్వసనీయతను ప్రశ్నించే కాంగ్రెస్ ద్రోహాన్ని మరవగలమా? ఓటుబ్యాంకు కోసం విదేశీ చొరబాటుదారులకు కాంగ్రెస్ స్వాగతం పలుకుతోంది. సొంత ప్రజలను మాత్రం అవమానిస్తోంది" అని దుయ్యబట్టారు.జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మోదీ అన్నారు. బీజేపీకి మాత్రమే ఆ శక్తి ఉన్నదని స్పష్టం చేశారు. "తమను గెలిపిస్తే పాత వ్యవస్థను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్-ఎన్‌సీ, పీడీపీ చెబుతున్నాయి. బీజేపీకి అధికారం కట్టబెడితే మహిళా సాధికారికత కోసం పాటుపడతామని వివరించారు. "స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటుచేసి అక్కచెల్లెమ్మలను ధనవంతులను చేస్తాం. తగిన శిక్షణ ఇప్పించి డ్రోన్లను వారికి ఇప్పిస్తాం" అని తెలిపారు.

## నిర్మల, నడ్డాపై ఎఫ్ఐఆర్




బెంగళూరు: కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జేపీ నడ్డా సహా కర్ణాటక బీజేపీ నేతలపై సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో కేంద్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ నాయకులకు వ్యతిరేకంగా శనివారం బెంగళూరులోని తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కర్ణాటకలో పలు కార్పొరేట్ కంపెనీలపై ఈడీ దాడులు చేయటం వెనుక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారని, వాటి ఆస్తుల్ని జప్తు, స్వాధీనం చేస్తామని బెదిరింపులకు దిగటంతో..సీఈవోలు, ఎండీలు, టాప్ ఎగ్జిక్యూటివ్స్ బలవంతంగా ఎన్నికల బాండ్స్ కొనుగోలు చేశారని 'జనాధికార సంఘర్ష్ పరిషత్' (జేఎస్‌పీ) సహ అధ్యక్షుడు ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఆరోపించారు. బాండ్ల కొనుగోలు ముసుగులో దాదాపు రూ.8 వేల కోట్ల దోపిడీ జరిగిందని అన్నారు. కేంద్ర మంత్రులు, కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులకు ఈ కుట్రలో పాత్ర ఉందని తన ఫిర్యాదులో ఆరోపించారు. బాండ్ల ద్వారా సమకూరినదంతా బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు నగదుగా మార్చుకున్నారని, బాండ్ల కొనుగోలు ముసుగులో ఈ దోపిడీ జరిగిందని అయ్యర్ తెలిపారు. ఇందుకోసం బీజేపీ నాయకులు వివిధ స్థాయిలో కలిసి పనిచేశారని చెప్పారు. ఈ ఏడాది మార్చి 30న తిలక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అయ్యర్ ఫిర్యాదు చేశారు. అక్కడి డీసీపీ అధికారిని కూడా కలుసుకున్నారు. ఆ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. బెంగళూరులోని స్పెషల్ కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదైనందున ఆమె వెంటనే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఆమె రాజీనామాను డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు ఎప్పుడు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల కేసులో నిష్పాక్షిక విచారణ జరిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు.

## డిప్యూటీ సీఎంగా ఉదయనిధి.. నేడు ప్రమాణం

డిప్యూటీ సీఎంగా ఉదయనిధి.. నేడు ప్రమాణం

చెన్నై: తమిళనాడు సీఎం స్టాలిన్ తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ డిప్యూటీ సీఎంగా ఎన్నికయ్యారు. తన మంత్రివర్గాన్ని విస్తరించడంలో భాగంగా స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు పదవీ ప్రమాణం చేస్తారు. ఉదయనిధితోపాటు సేంథిల్ బాలాజీ మంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఓ అవినీతి కేసులో అరెస్టు అయిన సేంథిల్ బాలాజీని మంత్రిగా గవర్నర్ తొలగించిన విషయం తెలిసిందే.



# సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి



(మొదటి పేజీ తరువాయి)

అందరి సమష్టి బాధ్యతని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, సంగీతం, కళలు, సంప్రదాయ వస్త్రధారణను దేశ వారసత్వంగా అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజల సంప్రదాయాలు, జాతుల గురించి దేశ ప్రజలందరికీ తెలియజేసేందుకే 'భారతీయ కళా మహోత్సవ్'ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ కళా మహోత్సవ్ తొలి ఎడిషన్‌ను సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈశాన్య, దక్షిణాది ప్రాంతాల మధ్య వార ధిగా ఈ ఉత్సవం నిలుస్తుందన్నారు.కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ మాట్లాడుతూ దేశంలోని విభిన్న సంస్కృతుల ప్రదర్శన దేశ ఐక్యతను చాటుతుందన్నారు. మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్రపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్, అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ కె. త్రివిక్రమ్ పట్నాయక్, మణిపూర్, అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ గవర్నర్ సీ.హెచ్. విజయశంకర్, సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆయా రాష్ట్రా ల కళాకారులు, అధికారులు పాల్గొ న్నారు. ఈ ఉత్సవంలో ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించనున్నారు. అక్టోబర్ 6 వరకు ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల మధ్య సందర్శకులను అనుమతి %ఫ్ట్రిజూం://జఱంఙ.తీఱంష్ట్ర తీుజూఫ్‌అఎష్టు-ఋఅ.స్త్రశీజ.ఱఅ% ద్వారా స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు. ముగిసిన రాష్ట్రపతి రాష్ట్ర పర్యటన: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఒక రోజు రాష్ట్ర పర్యటన ముగిసింది. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, సీత క్క, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేంద్ర, సీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 'కళామహోత్సవ్'ను ప్రారంభించారు. రాత్రి తిరిగి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులో యజమానిగా మహిళే

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతమున్న రేషన్, ఆరోగ్యశ్రీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని సమాచారం ఆధారంగా కుటుంబాలను నిర్ధారించాలన్నారు. ఇతర రాష్ట్రాల కార్డు ల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి సమాచారం సేకరించాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గం పరిధిలోని రెండు ప్రాంతాల్లో... ఎఫ్‌డీసీ కోసం సమాచార సేకరణ, వాటిల్లో ఏయే అంశాలు పొందుపరచడంతోపాటు మార్పుచేర్పుల వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదరతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందు లో జత చేయాల్సిన లేదా తొలగించాల్సిన అంశాల సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి రెండేసి ప్రాంతాలను (ఒక గ్రామీణ, ఒక పట్టణ) పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని వచ్చే నెల 3 నుంచి కుటుంబాల నిర్ధారణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదర్, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి పాల్గొన్నారు.

# మూసీలో పేదల కన్నీళ్లు పారిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకోవాలని కోరుతూ పలువురు బాధి తులు శనివారం తెలంగాణ భవన్‌కు తరలివచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పార్టీ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్తీక్‌రెడ్డి, విక్రమ్, బీఆర్ఎస్ లీగల్‌సెల్ బృందం బాధితులతో సమావేశమ య్యారు. వారి గోడు వింటూ హరీశ్, సబిత కంటతడి పె ట్టారు. బీఆర్ఎస్ తరఫున ఉచిత న్యాయ సహాయం అంది స్తామని లీగల్ సెల్ సభ్యులు ప్రకటించారు. సమస్యలు ఉంటే తమను 8125535604, 9247817735, 998550 7660, 8143726666 నంబర్లలో సంప్రదించాలని సూ చించారు. అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ సోదరునికి నోటీసుల పేరిట 45 రోజుల వ్యవధి ఇచ్చిన ప్రభుత్వం.. పేదల ఇళ్లను రాత్రికిరాత్రే బుల్డోజర్లతో కూలగొడుతోంది. బాధితులంతా రెక్కల కష్టంతో భూ ములు కొనుక్కొని అన్ని అనుమతులు, బ్యాంకు లోన్లతో ఇళ్లు కట్టుకున్నారు. ప్రభుత్వానికి పన్నులూ కట్టారు. 1993లో అనుమతులు ఇచ్చిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూల్చడం అన్యాయం'అని హరీశ్‌రావు విమర్శించారు. పది వేల ఇళ్లు కూలుస్తామని తొలుత పేర్కొన్న ప్రభుత్వం.. 25 వేల ఇళ్లు కూల్చేందుకు సిద్ధమవుతోందని ఆరోపించారు. బాధితుల వేదన వింటే నాకు బాధగా ఉందని.. పేదల గుండెలు ఆగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా బాధితులు ధైర్యం కోల్పోవద్దని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రక్షణ కవచంలా నిలబడతారని చెప్పారు.

# మూసీ, హైడ్రాపై ఆచితూచి!



బాగుంటుందని పేర్కొంటున్నారు. దీనికి సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ కొందరు హైదరాబాద్ సిటీ ఎమ్మెల్యేలతో మాట్లాడారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందని, ప్రభుత్వానికి అభినందనలు అందుతున్నాయని.. కానీ ప్రజలకు ఈ అంశాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు, నేతలు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కూల్చివేతల వలన కలిగే ప్రయోజనాలు, పరిహార ప్యాకేజీల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ప్రభుత్వానికి సూచించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ అంశంలో జీహెచ్ఎంసీ యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాల్సి ఉంటుందనే అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ టీపీసీసీ పక్షాన ప్రత్యేక నివేదికను సిద్ధం చేస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ శనివారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. త్వరలోనే సీఎం రేవంత్‌ను కలిసి నివేదిక ఇస్తారని వెల్లడించారు. హరీశ్‌రావు తొలుత మల్లన్నసాగర్ బాధితులను ఓదార్చాలి

మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతల వల్ల పేదలకు నష్టం జరుగుతోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు కన్నీరు పెట్టుకున్నారన్న అంశంపై మహేశ్‌గౌడ్ స్పందించారు. హరీశ్‌రావు ఓదార్చాల్సింది హైదరాబాద్‌లో కాదని.. సొంత జిల్లాకు వెళ్లి మల్లన్నసాగర్ బాధితులను ఓదార్చాలని సూచించారు. ఇన్నాళ్లూ మల్లన్నసాగర్ బాధితుల కన్నీళ్లు హరీశ్‌రావుకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. నాడు మల్లన్నసాగర్ బాధితులను పరామర్శించేందుకు వెళ్తే అడ్డుకుని అరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మూసీ నదిపై ఉన్నవన్నీ అక్రమ కట్టడాలేనని.. మూసీ ప్రక్షాళన జరిగితే నదీ పరీవాహకంలో ఉన్న రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో సాగునీరు పెరుగుతుందని చెప్పారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో కొంతమంది సామాన్యులకు ఇబ్బంది కలుగుతుందని.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని మహేశ్‌గౌడ్ అభిప్రాయపడ్డారు.



# చంద్రబాబు ఆదేశాలతో సత్వర న్యాయం

మరో 700 మంది అసంతృప్తి వ్యక్తం చేయగా, 400 మంది ఫోన్ తీయలేదు. దీంతో వీటిపై మరోసారి పరిశీలన జరిపారు. మొత్తంగా 150 వినతులకు సంబంధించి పరిష్కారం కాకుండానే అయినట్లుగా చూపించినట్లు తేలింది. వీటి పరిష్కారం కోసం మరోసారి ఆయా శాఖలకు పురమాయించారు. ఇందులో 50వరకూ పరిష్కారమయ్యాయి. రాష్ట్ర సచివాలయానికి సమీపంలో ఉండటంతో గుంటూరు (429), ఎన్టీఆర్ జిల్లా(358)ల నుంచి ఎక్కువ వినతులు వచ్చాయి. 200కు పైగా వినతులు వచ్చిన జిల్లాల్లో తిరుపతి, పల్నాడు, ప్రకాశం, చిత్తూరు, కడప, నెల్లూరు ఉన్నాయి. 100లోపు వినతులు అందిన జిల్లాల్లో అనకాపల్లి, అంబేడ్కర్ కోనసీమ, సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం జిల్లాలు ఉన్నాయి. తమ సమస్యలు పరిష్కారం అయ్యాయని సంతృప్తి వ్యక్తమైన జిల్లాల్లో గుంటూరు టాప్‌లో ఉంది.ఎం చంద్రబాబు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించినప్పుడు ఆయనకు వినతులు ఇవ్వడానికి వచ్చినవారితో కార్యాలయం కిక్కిరిసిపోయింది. వినతులు తీసుకోవడానికి ఆయన 3గంటల పాటు నిలబడే ఉన్నారు. దివ్యాంగులు, వృద్ధుల నుంచి కార్యాలయం ప్రధాన ద్వారం వద్దే వినతులు తీసుకొన్నారు. కొంతమందిని కార్యాలయం లోపల కలిసి వారితో మాట్లాడి వినతులు స్వీకరించారు. తర్వాత ఆవరణలో క్యూలైన్లలో ఉన్న వారి వద్దకు తానే వెళ్లి ఒకరి తర్వాత మరొకరి నుంచి తీసుకొన్నారు. ఉదయం 11.30కు కార్యాలయం లోపల అడుగుపెట్టిన ఆయన 2.30 తర్వాత వెళ్లిపోయారు. ఇంకా పెద్దసంఖ్యలో సందర్శకులు మిగిలిపోవడంతో వారినుంచి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతులు తీసుకొన్నారు.

**పోలీసు అధికారుల తీరుపై ఫిర్యాదు**

కార్యాలయంలోని పార్టీ నేతలతో చంద్రబాబు కొద్దిసేపు సమావేశమయ్యారు. అనంతపురం జిల్లాకు చెందిన పోలీసు అధికారుల తీరుపై కొందరు నేతలు ఆయనకు ఫిర్యాదు చేశారు. 'అనంతపురం జిల్లాలో ఒక ఆలయంలో రథాన్ని వైసీపీకి చెందిన వారు తగులబెట్టారు. విచారణ పూర్తి కాకముందే ఆ ఘటనలో రాజకీయ ప్రమేయం లేదని పోలీసు అధికారులు ప్రకటనలు ఇచ్చారు. ఆ ఘటన రాజకీయ కోణంలోనే జరిగింది. అధికారుల అత్యుత్సాహాన్ని తగ్గించాలి' అని కోరారు. ఏం జరిగిందో తెలుసుకొంటానని చంద్రబాబు వారితో చెప్పారు. కొందరు ఎమ్మెల్యేల తీరుతో నియోజకవర్గాల్లో సమస్యలొస్తున్నాయని నాయకులు చెప్పారు.

# అవయవదానం చేసి మరణించిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**పటాన్ చెరువు సెప్టెంబర్ 28,(డైలీ రిపోర్ట్):** గత 19 వ తేదీన డ్యూటీ నిమిత్తం బయలుదేరి ప్రమాదానికి గురై బ్రేయిన్ డెడ్ అయ్యి మరణించిన ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీకి చెందిన కుమ్మరి అనిత కుటుంబాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ పరామర్శించి పదివేల రుపాయల ఆర్థిక సహాయాన్ని అందిచారు తాను చనిపోతు మరో 8 మందికి అవయవ దానం చేసి వారికి పునర్జన్మను ప్రసాదించిందని వారు నిరుపేదలైనప్పటికి గొప్పమనస్సు చాటుకున్నారని దాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది అవయవదానాల విషయంలో ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తే ఆపదలో ఉన్నవారిని కాపాడుకోవచ్చని తెలిపారు మరియు డ్యూటి నిమిత్తం బయలుదేరి మరణించడం వల్ల కంపెనీ తరపున పరిహారం అందించేవిధంగా కృషిచేయాలని జిల్లా లేబర్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందించినట్టు మెట్టుశ్రీధర్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దప్పు అరవింద్ కాంటా రాములు శ్రీకాంత్ అనిల్ శ్రీనివాస్ చరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మహిళల, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట

**మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.**

**భరోసా 4వ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్**




సంగారెడ్డి, సెప్టెంబర్ 28 (డైలీ రిపోర్ట్): సంగారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమై నాలుగు సంవత్సరాలు విజయవంతంగా సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన భరోసా సెంటర్ 4వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు.ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రాన్ని 2020 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను అదనపు.ఎస్పీ కొనియాడారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖీ సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన 526 పోక్సో మరియు అత్యాచార కేసుల్లో మెడికల్, లీగల్ సేవలను అందించడంతో పాటు బాధితులకు రూ:1,10,25,000/- కాంపెన్సేషన్ ఇప్పించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ ద్వారా పోక్సో , మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు.

**భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ...**

బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కోఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని, అదనపు ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీల, ఎస్ఐ పూలబాయ్, భరోసా సిబ్బంది ,దేవలక్ష్మి ,ఉషా రాణి, శాలిని, సౌజన్య లీగల్ అడ్వైజర్ మరియు అడ్వకేట్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం-ఏఐఎస్ఎఫ్



అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: బోథ్:భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) సెప్టెంబర్ 22, 2024న జరిగిన భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులను సత్కరించడానికి ఒక అవార్డు ప్రదానోత్సవాన్ని సగర్వంగా నిర్వహించింది. ఈ రోజు సెప్టెంబర్ 28 ఎంపికైన అభ్యర్థులకు బహుమతులు మరియు స్కాలర్‌షిప్‌లను అతిథులు పోటీ పరీక్షల నిపుణులు రమణ గౌడ్, బి. గవర్దన్, .శ్రీకాంత్ మరియు షాకీర్ సమక్షంలో పంపిణీ చేసింది.

**స్వాతంత్ర్య సమరయోధుడు**

భగత్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీకభారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని అచంచలమైన నిబద్ధత తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. మనం ఆయన జయంతిని జరుపుకుంటున్నప్పుడు, "వ్యక్తులను చంపడం చాలా సులభం, కానీ మీరు ఆలోచనలను చంపలేరు." %ూ×ాఖీ% యువ మనస్సులను పెంపొందించడానికి మరియు సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన సాధనంగా విద్యను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది.గత్ సింగ్ టాలెంట్ టెస్ట్ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందిలి ఈ పరీక్షలో అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు మరియు ఎంపికైన అభ్యర్థులకు వారి విద్యా నైపుణ్యానికి గుర్తింపుగా బహుమతులు మరియు స్కాలర్‌షిప్‌లు అందించబడ్డాయి.ఈ అవార్డు ప్రదానోత్సవం లో జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా మండలాధ్యక్షుడు మున్సిఫ్ సిరిపురం దాస్,గోదావరి, భోజన్న, ఎల్ నరేష్, కార్తీక్, శ్రీనివాస్, విజయ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వీరుడా... నీ త్యాగం మర్చిపోలేనిది!!.

**భగత్ సింగ్ కి నివాళులు అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్..**

**పటాన్ చెరువు సెప్టెంబర్ 28(డైలీ రిపోర్ట్):** దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని ఏం డీ ఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా పటాన్ చెరులోని ఎం డి ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపించడంలో ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చందు ,సంతోష్ ,ప్రెసిడెంట్ మధు మరియు ఎం పి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# పాఠశాలకు భారీ సామగ్రి అందించిన జోస్ అలుక్కాస్

**కూకట్ పల్లి,సెప్టెంబర్ 28(డైలీ రిపోర్ట్):** ప్రభుత్వ పాఠశాలకు జొస్ అలుక్కాస్ జ్యూవెల్లరి సంస్థ భారీగా వాస్తు సామగ్రి అందించారు.శనివారం ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంస్థ మేనేజర్ ఖిస్ వర్గీస్,ఫ్లోర్ మేనేజర్ నితిన్ కలిసి విద్యార్థులు కూర్చోవడాని అవసరమైన కార్పెట్లు,కుర్చీలు సౌండ్ సిస్టమ్స్ బాక్సులు,బోర్డులు ఆరు తరగతి గదుల కిటికీలకు మెష్ లు సుమారు 2,10,300 విలువగల వస్తువులు బహుకరించారు. అనంతరం స్కూల్ హెడ్ మాస్టర్ రాధ పద్మజ మాట్లాడుతూ ఇట్టి సామగ్రిని ఉపయోగించుకొని ఇష్టపడి చదువుకొవాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రావు,సీతాలక్ష్మి,శ్రీనివాస్,సిద్దయ్యవిజయలక్ష్మి,సుధారాణి,గోవింద్,లక్మప్ప,విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# చందులాపూర్‌లో యూనియన్ బ్యాంకు ఏర్పాటు

**నెరవేనున్న ఎన్నో ఏళ్లకల...**

**అందుబాటులోకి రానున్న బ్యాంక్ సేవలు ..**

**హరీశ్ రావుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు ..**

**చిన్నకోడూర్ , సెప్టెంబరు 28 , (డైలీ రిపోర్ట్) :** చిన్నకోడూర్ మండలం చందులాపూర్ గ్రామంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటలోకి రానున్నాయి. మాజీ మంత్రి హరీశ్ రావు కృషి తో బ్యాంక్ ను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామానికి బ్యాంక్ మంజూరీ చేయించిన ఎమ్మెల్యే హరీశ్ రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. చందులాపూర్ గ్రామం దినదినాభివృద్ధి చెందడం, జనాభా పెరగడంతో పాటు ఈ ప్రాంతంలో విద్యాలయాలు , ఇరిగేషన్ ప్రాజెక్టు లు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజల రాకపోకలు బాగా పెరుగాయి. గ్రామంలో బ్యాంక్ అందుబాటులో లేకపోవడం వలన చిన్నకోడూర్ , లేదా సిద్దిపేటకు వెళ్ళాల్సి వస్తుంది. గ్రామంలో రైతులు, 2వేల మంది పెన్షన్ దారులు కూడా ఉన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకున్న హరీశ్ రావు ప్రజలు కోరిక మేరకు గ్రామంలో యూనియన్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. బ్యాంక్ సేవలు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుండటం వలన గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏన్నో ఏళ్ల కల నేరేవరిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు



**సంగారెడ్డి , సెప్టెంబర్ 28(డైలీ రిపోర్ట్):** భగత్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు. స్వాతంత్ర సమరయోధుడు, విప్లవవీరుడు షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నా వయసులో నీ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలకుల పై విరోచత పోరాటం చేసిన భగత్ సింగ్ జీవిత చరిత్ర ను నేటి యువత స్ఫూర్తి గా తీసుకోని తమ చుట్టూ జరుగుతున్నా సామాజిక, వివక్ష, పాలనలో పేద ప్రజలకు జరుగుతున్నా అన్యాయం పై అధికారం లో జరుగున్న అవినీతి అక్రమల పై పోరాటం చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి మహేశ్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల, మల్లేశం,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు పట్టుకున్న ఇచ్చోడ సిఐ

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం గుబ్బ తండా శివారులోని కోవ హనుమంతు కు చెందిన భూమిని అతనికి వరుసకు అల్లుడు అయిన పెందురు మణిక్యరావు గత 3 సంవత్సర కాలం నుండి కౌలు చేయుచు ఈ సీజన్ లో ప్రత్తి పంట లో అంతర పంటగా గంజాయి మొక్కలను సాగుచేయుచున్నదని సమాచారం రాగా ఇచ్చోడ,సీఐ భీమేష్, ఎస్సై తిరుపతి మరియు సిబ్బంది తో కలిసి తనికిచేయగా సుమారు30 గంజాయి మొక్కలు దొరికినవి.వీటి విలువ 45,000/-వరకు ఉండును. ఇట్టి మొక్కలను స్వాదినపరుకొని కేసు నమోదు చేయడమైనది.



# జాతీయ లోక్ అదాలత్ కు భారీ స్పందన - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

**రాజీమార్గమే రాజమార్గం.. 954 కేసుల పరిష్కారం, రూ.12 లక్షల పైచిలుకు జరిమానా వసూలు**

**287 ఎఫ్ఐఆర్, 665 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం...18 సైబర్ క్రైమ్ కేసుల లో బాధితులకు రూ 3,71,175/- తిరిగి అందజేత.**

**విశేష కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందనలు, లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అభినందనలు**



**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ ప్రజలు జిల్లాలోని అదిలాబాద్, ఉట్నూర్, బోథ్ అదిలాబాద్ న్యాయస్థానాల్లో వివిధ స్థాయిలో పెండింగ్ లో ఉన్న 954 పోలీస్ కేసులు పరిష్కరించబడ్డాయి, ఈ కేసుల ద్వారా ఎక్కువ సంఖ్యలో వ్యక్తులకు లోక్ అదాలత్ ద్వారా ఉపయోగపడ్డది అని పేర్కొన్నారు. ఇందులో ఐపిసి కేసులు- 287 లకు రూ 6,20,550/- ఫైన్ , ఈ-పెట్టి కేసులు- 2 లకు ఫైన్ రూ 4,800/- , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు-665 లకు ఫైన్ 6,67,400 /- లు ఉన్నట్లు తెలిపారు. వీటికి అదనంగా జిల్లాలో నమోదైన 43 సైబర్ క్రైమ్ కేసులలో 18 కేసులలో వెంటనే నిలిపివేయబడ్డ డబ్బును తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని వాటి విలువ రూ 3,71,175/- ఉంటుందని తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో, ఈ- పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఎక్సైజ్ కేసుల్లో నేరారోపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో రూ 12,87,950/- రూపాయలు జరిమానా విధించి కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కొట్లాట, భార్య భర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటివారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసుల్లోని నిందితులు, బాధితులు కలిసి హాజరై రాజమార్గంలో రాజీ పడడంతో కేసులను కొట్టి వేసినట్లు తెలిపారు. గత 15 రోజుల నుండి సంబంధిత అధికారులు పోలీసులతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేసి విశేష కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు జిల్లా పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ప్రకటించారు. సిబ్బంది గత 15 రోజులుగా శ్రమిస్తూ అందరికీ సమాచారం అందించి కోర్టుకు వచ్చే విధంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రతిరోజూ కేసుల వివరాలను వెల్లడిస్తూ, లోక్ అదాలత్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులను మరింత ఉత్సాహ పరుస్తూ భారీ సంఖ్యలో కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్న డిసిఆర్బి డి.ఎస్.పి బి సురేందర్ రెడ్డి, సైబర్ డిఎస్పి హసీబుల్లా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐ ప్రసాద్, ఎస్ఐ ఎం ఎ హకీం, సైబర్ క్రైమ్, డిసిఆర్బి సిబ్బంది కి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అందరు కలిసి ఒక టీం వర్క్ బాగా కృషి చేయడంతోనే ఇంతటి భారీ స్పందన వచ్చిందన్నారు, అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించడంతో రోజువారీ పోలీస్ విధులకు కాస్త ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు.

# 113వ వారం రైతులకు అన్న పానీయ సదుపాయం ఏర్పాటు

## జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు



పిఠాపురం: జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు, ప్రజాసేవ స్ఫూర్తితో, నాటి జిల్లా జనసేన అధ్యక్షుడు నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రి కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జనసేన నాయకుడు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్నా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతుల అన్నపానీయ సదుపాయమును ఏర్పాటు చేస్తున్నారు. 79వ వారం కూడా శనివారంనాడు ఉచిత అన్నపానీయ సదుపాయంను ఉదయం 11 గంటలకు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి సుమారు 750 మందికి కల్పించారు. ఈ వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, పోట్నూరు గణేష్, అల్లం శ్రీను, దుర్గాడ గ్రామానికి చెందిన శాఖ సురేష్, కోలా నాని, జ్యోతుల సీతరాంబాబు, జ్యోతుల నాని, సఖినాల లచ్చబాబు, విప్పర్తి శ్రీను తదితరులు ఆహరపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డొక్కాసీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్లకు భోజన వసతి కల్పిస్తూన్న మా మాతృసంస్థ అయిన సాయిప్రియసేవాసమితికి 113వ వారం కూడా స్వచ్ఛందంగా సేవలు అందిస్తూన్న వారిని సాయిప్రియసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణి ద్వారా అభినందించారని సాయిప్రియ సేవాసమితి కార్యదర్శి మేకల కృష్ణ తెలియజేశారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన (టిజిఐఐసి) చైర్మన్: నిర్మల జగ్గారెడ్డి ...

**సంగారెడ్డి అర్బన్ సెప్టెంబర్ 28:** పేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరాలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు శనివారం నాడు.బిగ్ టీవీ నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిభిరానికి ముఖ్య అతిథులుగా నిర్మల జగ్గారెడ్డి సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి లు హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడికి ఉచిత వైద్యం .అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం నాడు నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిభిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు కొనసాగింది. మహిళలు, పురుషులు ఈ ఉచిత మెగా శిబిరానికి హాజరయ్యారు. ఈ ఆరోగ్య శిభిరంలో బాలాజీ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన గైనకాలజిస్ట్రేషన్, జనరల్ పిజీషియాన్, క్రిటికల్ కేర్ ఏమర్జెంజి డాక్టర్ లు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుకొన్న రోగులు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన బిగ్ టీవీ యాజమాన్యానికి దీనికి సహకరించిన బాలాజీ ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం,గుండు రవి,శెంకర్



గౌడ్,విద్యాసాగర్,చిల మల్లన్న,బీజేపీ యువనాయకుడు నరేన్ దేశ్పాండ్,మాణిక్ రావు,కొవూరి సంగమేశ్వర్,శరత్ చంద్ర,చిరు ,అరుణ్,కాంగ్రెస్ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హొంగార్డుని పరామర్శించిన టి.జి.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కంది , సెప్టెంబర్ 28, (డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ అయిన నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్ మండల ఎఫ్ టి ఎల్ పరిధిలోని మల్కాపూర్ చెరువులో హైడ్రా బిల్డింగును కూల్చి వేస్తున్న సమయంలో తలకు రాయి తగిలి గాయలై హైదరాబాదులోని ఏ ఐ జి హాస్పిటల్ గచ్చిబౌలి నందు చికిత్స పొందుతున్న ఇంద్రకరణ్ పిఎస్ లో పనిచేసే హొంగార్డ్ తాంద్ర గోపాల్ పరామర్శించి డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

## శంకర్పల్లి మండలం గ్రామాల తుది ఓటర్ల జాబితా విడుదల: ఎంపీడీవో వెంకయ్య గౌడ్

శంకర్పల్లి: సెప్టెంబర్ 28: (డైలీ రిపోర్ట్): శంకర్పల్లి మండల పరిధిలో 25 గ్రామ పంచాయతీలకు సంబంధించి ముసాయిదా జాబితా శనివారం విడుదల చేశామని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గడువు ముగిసే నాటికి అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించి తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన జాబితాలో మార్పులకు చేర్పులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.





## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఇచ్చోడ ఎస్సై ఏ తిరుపతి

**మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని పూల మొక్క అందజేసి కలిసిన ఎస్సై**

**ప్రతిక్షణం అప్రమత్తతో ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** అదిలాబాద్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఏ తిరుపతి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ గారిని మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. 2020 బ్యాచ్ కి చెందిన ఏ తిరుపతి బాసర జోన్ లోని నిర్మల్ జిల్లాలోని ముధోల్, జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, జగిత్యాల్ పట్టణ ఎస్హెచ్వో గా విధులను నిర్వర్తించి ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఈరోజు ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. మంచిర్యాల దండేపల్లి మండలానికి చెందిన ఏ తిరుపతి 18 సంవత్సరాల పాటు ఆర్మీలో విధులను నిర్వర్తించి దేశానికి సేవలందించడం గర్వకారణం. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇచ్చోడ మండలం జిల్లాలోని కీలకమైన పోలీస్ స్టేషన్లో ఒకటిని, అసాంఘిక కార్యక్రమాలకు ఎలాంటి అవకాశం లేకుండా సంపూర్ణంగా కట్టడి చేస్తూ, 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటన జరిగిన సందర్భంలోనైనా సంఘటనా స్థలాలకు నిమిషాలలో చేరుకునే విధంగా ప్రతిక్షణం పూర్తి సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.

## కూతుకూడుమిల్లి పాటిమీదకు రోడ్డునిర్మిస్తాం

### ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్



**పిఠాపురం :** పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి నుంచి కూతుకూడుమిల్లి శివారుకు పాటిమీద వరకు రోడ్డు నిర్మిస్తామని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వాకతిప్ప గ్రామానికి కమ్యూనిటీ హాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పిఠాపురం నియోజకవర్గం యువజన అధ్యక్షులు రావు అక్షయరావు, గింజాళ శ్రీనివాసరావు, సానా నాగు, దానం లాజరబాబు, తోలేటి శిరీష, వాద్రా ధనబాబు తదితరులు పాల్గొన్నారు.


## కల్లుగీత వృతిదారులకు కాంట్రాక్టర్ల నుండి రక్షణ కల్పించాలి

**జిల్లాలో కల్తీ కల్లును అరికట్టాలి**

**గ్రామాల్లో బెల్టుషాపుల పైచర్యలు తీసుకోవాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర కి వినతి పత్రాన్ని అందజేశారు**



**సంగారెడ్డి అర్బన్ సెప్టెంబర్ 28:** సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లును అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర ,ఎక్సైజ్ సిఐ దుబ్బాక శంకర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక కుటుంబాలకు కాంట్రాక్టర్ల నుండి రక్షణ కలిపించి కాపాడాలని అన్నారు.జిల్లాలో కాంట్రాక్టర్లు కల్లుగీత కార్మికుల దగ్గర ఉన్న లైసెన్సు బలవంతంగా తీసుకుని వ్యాపారం చేస్తున్నరని అన్నారు. లైసెన్సు ఇవ్వని వారిపై అక్రమంగా పెట్టిన కేసులను పెడుతున్నారు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు.. ప్రభుత్వం మారిన గీత కార్మికులపై కాంట్రాక్టర్ల వేధింపులు ఆగడంలేదు. కల్తీకల్లు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజల ఆరోగ్యం పాడై హాస్పిటల్ పాలవుతు మోయలేని భారం పడుతోందని అన్నారు.అదే విధంగా గ్రామాల్లో రోజు రోజుకు బెల్టుషాపులు పెరిగిపోతున్నా వీటిని నివారించడంలో అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణమే కాంట్రాక్టర్లు అక్రమంగా తయారు చేస్తున్నా కల్తీ కల్లు అరికట్టి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు,కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య,నాయకులు పి. అశోక్, బాబూరావు, రమేష్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అండర్ 17, 14 కబడ్డీ జోనల్ స్థాయి పోటీలు...



శంకర్ పల్లిబీ సెప్టెంబర్ 28:(డైలీ రిపోర్ట్): శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శనివారం జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో షాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ పోటీలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 17 బాలుర పోటీలలో మొదటి బహుమతి శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలకు రాగా, రెండో బహుమతి షాబాద్ మోడల్ స్కూల్ కు లభించింది. అండర్ 17 బాలికల కబడ్డీ పోటీలలో శంకర్ పల్లి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలకు లభించింది, రెండవ బహుమతి శంకర్ పల్లి మండలం పరివేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లభించింది. అండర్ 14 బాలికల పోటీలలో సత్యసాయి స్కూల్ మొదటి బహుమతి రాగా, రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు లభించింది. ఈ ఆకుల పోటీలకు ముఖ్యఅతిథిగా శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జున్ కుమార్ పాల్గొన్నారు. వచ్చిన విద్యార్థులకు చేవెళ్ల రాజు అన్నదాన వితరణ చేశారు. బహుమతులను బాబు నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ప్రభాకర్, అరుంధతి, బసవరాజు, బిక్షపతి, కవ్వ గూడెం శ్రీను, శంకర్, పల్లవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం




**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఉన్న జడ్పీఎస్ఎస్ స్కూల్ ను సందర్శించి. అక్కడ స్కూల్ కు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు షి టీం విధుల పైన విద్యార్థులందరికీ మరియు సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. విద్యార్థులను ఎవరైనా ఆకతాయిలో స్కూల్కు వచ్చే సమయంలో సెలవా అనంతరం వెళ్తున్న సమయంలో రోడ్డు మీద ఆకతాయిలు వెంటపడిన వేధించిన స్ట్రీట్ హారాచ్మెంట్ ఎవరైనా చేసిన ఎడల చట్టరీత్యా నేరము అటువంటి వారికి చర్యలు తప్పవు అని షీ టీం స్పష్టంగా తెలియపరిచింది అలాంటివారు వెంటనే మా షి టీం నెంబర్ 8712659953 కి కాల్ చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది ఎవరు అయినా కంప్లైంట్ చేసినా మీ పేరు వివరాలు గోప్యంగా మా వద్ద ఉంచబడతాయి తెలిపినారు మరియు సైబర్ క్రైమ్ గురించి అత్యధికంగా జరుగుతున్న నేరాల గురించి ఆదిలాబాద్‌లోని , స్టాక్ పెట్టుబడి మోసం, రైతుల రుణ మాఫీ నకిలీ కాల్స్ మోసాలు, డ్రగ్ పార్శిల్ గురించి నకిలీ పోలీసు వీడియో కాల్ , పార్ట్‌టైమ్ జాబ్ మోసం లాటరీ మోసం, %ూాఖ% మోసం %ాదీ×% బ్యాంక్ ఖాతాల పునరుద్ధరణ మోసం మొదలైనవి సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 1930 వద్ద గోల్డెన్ అవర్‌కు కాల్ చేయడం యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సార్ స్కూల్ పాఠశాల హెడ్మాస్టర్ గారు మరియు ఆదిలాబాద్ షీ టీమ్ బృందం సుశీల ,సత్య మోహన్, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.



## ఫోటోగ్రాఫర్స్ కుటుంబానికి సాయం చేసిన రఘునాథపల్లి మండల ఫోటోగ్రాఫర్లు

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 28 (డైలీ రిపోర్ట్):** రఘునాథపల్లి మండల కేంద్రంలో SRR స్టూడియో గంపల శ్రీనివాస్ తండ్రి కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మరణించడు మరియు ఆంధ్ర తండా గ్రామానికి చెందినటువంటి వినోద్ తల్లి మరణించగా వీరిద్దరి కుటుంబాలకి రఘునాథపల్లి ఫోటోగ్రాఫర్స్ ప్రగాఢ సానుభూతి తెలియపరచి ఇరువురి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం సాయం చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కు కానీ వారి కుటుంబానికి ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ల సహాయం తో ముందుండి సాయం చేస్తుంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ, ప్రధాన కార్యదర్శి గంధ్ర నవీన్, కుటుంబ భరోసా కన్వీనర్ కొయ్యడరాజు, సభ్యులు బిర్రు సతీష్, పిట్టల మహేష్, పసులాది రాజ్ కుమార్, ఏం, కిషోర్, సీ ఎచ్. ఉపేందర్, కే. మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా, సంస్కృతి, పర్యాటకశాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



పిఠాపురం : రవాణా, సంస్కృతి, పర్యాటక శాఖ పార్లమెంటరీ కమిటీ సభ్యునిగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు వెలువరించింది. రాజ్యసభ ఎంపీ సంజయ్ కుమార్ ఝా చైర్మన్ గా వ్యవరించనున్న ఈ కమిటీలో మొత్తం 31 మంది ఎంపీలు సభ్యులుగా నియమితులవ్వగా ఇందులో 21 మంది లోక్ సభ, 10 మంది రాజ్య సభ నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రల నుండి ఈ కమిటీలో చోటు దక్కించుకున్న ఏకైక ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్టత్మాక కమిటీలో సభ్యునిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్టంలో పర్యాటక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యునిగా నియమితులైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు.



# హెల్ప్ లైన్ నెంబర్లను హోర్డింగ్ లుగా ఏర్పాటు చేయాలి...

సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మహిళా కమిషన్ రాష్ట్ర చైర్పర్సన్ శారద..

ఆదిలాబాద్ బ్యూరో ,సెప్టెంబర్ 28 (డైలీ రిపోర్ట్ ):

మహిళా కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్

**9490555533,** చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్

**1098,** మహిళా హెల్ప్ లైన్ నెంబర్



181, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567, ఈ నెంబర్ల పై హోర్డింగ్ ఏర్పాటు చేయాలని మహిళా కమీషన్ రాష్ట్ర ఛైర్పర్సన్ నేరెళ్ల శారద సఖి కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లాలో రోజుల పర్యటనలో భాగంగా శని స్థానిక సఖి కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సఖి కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రిజిస్టర్లను పరిశీలించి బాధితులకు అందిస్తున్న సేవలను, కేసుల తదితర వాటిపై అరా తీశారు. సమస్యల పై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ లను సంప్రదించాలని, అలాగే గ్రామాల్లో, అంగన్వాడి కేంద్రం లలో, కూడళ్లలో ఈ నెంబర్ల పై హోర్డింగ్, బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా సఖి కేంద్రం కి వచ్చిన బాధితులకు కౌన్సిలింగ్ , న్యాయ సలహాలు అందించి అవసరమైన వారికి 107 బాధితులకు గాను కోర్టులో గృహహింస చట్టం 2005 ప్రకారం కేసు నమోదు చేయగా అందులో ఇప్పటి వరకు 15 కేసులకు గాను మెయింటెనెన్స్ ఆర్డర్ లు, ఐదుగురికి ఫైనల్ ఆర్డర్లు రావడం జరిగిందనీ కేంద్రం నిర్వాహకురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ మెంబర్ ఈశ్వరి బాయి, సెక్రటరీ సుభద్ర, డి.డబ్ల్యూ. ఓ సబిత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పటాన్చెరులో 11 కిలోల గంజాయి స్వాధీనం

**పటాన్చెరు, సెప్టెంబర్ 28:(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి 11 కిలోల గంజాయిని మెదక్, సంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఘటనకు సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని వారు తెలిపారు. పట్టుబడిన వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శంభూ సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హర్షవర్ధన్ లు ఉన్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత కనిపించడం లేదంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫిర్యాదు




**హైదరాబాద్:సెప్టెంబర్ 28 (డైలీ రిపోర్ట్):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కనిపించడం లేదని నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈరోజు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది అందుబాటులో లేరని తెలంగాణ ఉద్యమ కారులు కంప్లైంట్ ఇచ్చారు. లిక్కర్ స్కామ్ లో జైల్ కు వెళ్లక ముందు నుండి నిజామాబాద్ లో కనిపిం చడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. జైల్ నుండి వచ్చిన తరువాత సైతం నిజామాబాద్ ప్రజలకు కనిపించడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఆచూకీ తెలుసుకొని జిల్లా ప్రజలకు తెలపాలని ఉద్యమ కారులు ఫిర్యాదులో కోరారు. ప్రజలు కట్టే టాక్స్ తో వేతనం, అలవెన్స్ లు తీసుకుంటున్న కవిత ఆచూకీ తెలపాలని ఫిర్యాదు పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునితారెడ్డి



**నర్సాపూర్ ,సెప్టెంబర్ 28 ,డైలీ రిపోర్ట్:** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మెదక్ జిల్లా శివంపేట్ మండల కేంద్రంగా శివాజీ యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక నిమజ్జన కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నిమజ్జన శోభా యాత్రను ప్రారంబించిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్, చంద్రా గౌడ్, పబ్బ మహేష్ గుప్త, కల్లూరి హరికృష్ణ,పబ్బ రమేష్,నర్సాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్,సత్యంగౌడ్, సూరారం నర్సింలు, గౌరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, గూడూరు యాధా గౌడ్, చంద్రకళ శ్రీశైలంయాదవ్, మర్రి మహేందర్, హన్మంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గైనిబైటి శ్రీనివాస్ గౌడ్,బిక్షపతి రెడ్డి,మహిపాల్ రెడ్డి,కుంట లక్ష్మణ్,నియోజక వర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది .

## అంగన్వాడీల డిమాండ్ పూర్తి చేయాలి



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** బజార్ హాత్నూర్ మండలం దరంపురి లో శనివారం అంగన్వాడీ సెక్టార్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు,జిల్లా కార్యదర్శి చంద్రకళలు పాల్గొన్నారు.అంగన్వాడి టీచర్ల ఖాళీలను, ఆయమ్మ ఖాళీలను భర్తీ చేయాలని,కొత్త ఫోన్ అందించాలన్నారు.అద్దెగదుల కిరాయి ఏడాది పాటు చెల్లించలేదు త్వరగా చెల్లించాలాన్నారు.సమానం పనికి సమాన వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు.దసరా సెలవులు 3. ను%శీ%చి 10 రొజులు ప్రకటించాలని వారి డిమాండ్ లనుపూర్తి చేయాలని కోరారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707